హిందూపురం జోన్
ఆంధ్రజ్యోతి
బుధవారం 08-09-2010 7

సదా మీ సేవలో..
ఆంధ్రజ్యోతి
మీ సమస్యలు తెలపండి: 9985411162
ఆంధ్రజ్యోతి కాపీ కోసం: 9985411171
ప్రకటనల కోసం: 9703618698

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**రొద్దం...** కోగిరకు చెందిన నాగేంద్రస్వామి, కంబాలపల్లికి చెందిన రామలింగారెడ్డి పెనుకొండనుంచి రొద్దంకు ద్విచక్రవాహనంలో బయలు దేరారు. ఎల్‌జిబి నగర్ సమీపంలో వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు.

## విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు

**పెనుకొండ రూరల్...** మండల పరిధిలోని కురుబవాం డ్లపల్లికి చెందిన చెన్నమ్మ విద్యుదాఘాతానికి గురై గాయాలపాలయ్యిం ది. మంగళవారం తన ఇంటివద్ద తెగిపడిన విద్యుత్ తీగను పక్కకు వేసేందుకు ప్రయత్నించింది. ఈ సందర్భంలో విద్యుత్ సరఫరా అయి షాక్‌కు గురయ్యింది. ఈమె రెండు చేతులు తీవ్ర గాయాలయ్యాయి. ఈమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు.

## నేడు సాక్షరభారత్ తరగతులు ప్రారంభం

**హిందూపురం రూరల్...** సాక్షరభారత్ తరగతులను అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. మండలవ్యాప్తంగా ఉన్న సాక్షరభారత్ విద్యావాలంటీర్లకు రాచపల్లి, జెడ్పీహైస్కూల్ మిట్టమీదపల్లిలలో శిక్షణా తరగతులు జరిగాయి. శిక్షణలను పురస్కరించుకుని మిట్టమీదపల్లిలో ఎంపీడీఓ, సూపరింటెండెంట్ నారాయణస్వామి, మండల కోఆర్డినేటర్ దాదాపీర్, గ్రామాల కోఆర్డినేటర్లు సిబ్బంది పాల్గొని సూచనలు ఇచ్చారు. తరగతులు ప్రారంభం సందర్భంగా పంచాయతీ గ్రామాల్లో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## కిరికెరలో వైద్యశిబిరం

**హిందూపురం రూరల్...** మండలంలోని కిరికెరలో ఎల్‌ఆర్‌జి కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. పలువురు రిటైర్డ్ డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ప్రిన్సిపాల్ నీలకంఠారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ సోమశేఖర్, సర్పంచ్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన సామాజిక తనిఖీ

**పెనుకొండ రూరల్...** మండలంలో నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ మంగళవారంతో ముగిసింది. వారంరోజులుగా 14పంచాయతీల్లో ఎనిమిది బృందాలు తనిఖీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులతీరు, బిల్లుల చెల్లింపు, హాజరుపట్టికను తనిఖీ చేశారు. అయితే ఈ తనిఖీలో బృందాలు నామమాత్రంగా చేపట్టినట్టు పలువురు కూలీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. బుధవారం ప్రజావేదిక పెనుకొండలో నిర్వహించి అక్రమాలను వెల్లడించనున్నట్టు ఎంపీడీఓ బాలమునయ్య తెలిపారు.

## సెజ్ పెండింగ్ ఫైళ్లను పరిష్కరిస్తాం

### -ఇన్‌చార్జి తహసీల్దార్ రాంమూర్తి

**చిలమత్తూరు...** మండలంలో సెజ్ భూసేకరణకు సంబంధించి పెండింగ్ ఫైళ్ళను పరిశీలించి వివాదాలను పరిష్కరిస్తామని ఇన్‌చార్జి తహసీల్దార్ రాంమూర్తి పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సెజ్ పెండింగ్ ఫైళ్ళ పరిష్కారంకోసం ప్రభుత్వం అదనంగా డెప్యూటీ తహసీల్దార్‌లను నియమించిందన్నారు. వారు ప్రత్యేక విచారణ చేపట్టి వివాదాలను పరిష్కరిస్తారన్నారు. ప్రస్తుతం 240పెండింగ్ ఫైళ్ళు ఉన్నాయన్నారు. వాటిలో 9/70యాక్ట్‌కు సంబంధించి 210 కేసులున్నాయన్నారు. కోర్టుకేసులు 32ఉన్నాయన్నారు. కోర్టుకేసులు మినహాయించి మిగిలినవాటిని పరిష్కరిస్తామన్నారు. వివాదాస్పద ఫైళ్ళకు సంబంధించి ఇరువర్గాలు సమైఖ్యంగా వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఇది రైతులకు చివరి అవకాశమన్నారు.ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిష్కారం నోచుకోని ఫైళ్ళకు సంబంధించినపరిహారాన్ని కోర్టులో జమ చేస్తామన్నారు.

## ఇఫ్తార్ విందుకు ఎంపీ, ఎమ్మెల్యే

హిందూపురం టౌన్,సెప్టెంబర్7 (ఆన్‌లైన్): పట్టణంలోని ధర్మపురం కౌన్సిలర్ రమేష్‌కుమార్, నక్షత్రసంస్థ ఛైర్మన్ మల్లికార్జునలు రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు మంగళవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. విందుకు పురం ఎంపీ నిమ్మలకిష్టప్ప, ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, మునిసిపల్ ఛైర్మన్ అనిల్‌కుమార్, కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అంబికా లక్ష్మీనారాయణతోపాటు అన్ని పార్టీలనాయకులు హాజరయ్యారు.

**గోరంట్ల రూరల్...** రంజాన్‌మాసంలో ముస్లింలు చిన్నపిల్లలనుంచి పెద్దల వరకు భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణ కలిగి ఉపవాస దీక్షలు చేస్తూ నమాజును పాటిస్తారని హిందూపురం ఎంపీ నిమ్మలకిష్టప్ప తెలిపారు. ఈ పవిత్రతను అందరూ నేర్చుకోవాల్సిందిగా కోరారు. మండలంలోని బూదిలిలో స్థానిక ముస్లింలు దేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో ఎంపీతోపాటు ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని పాల్గొన్నారు. ఎంపీపీ ఫక్రుద్దీన్, జెడ్పీటీసీ గోపాల్‌రెడ్డిలతోపాటు గ్రామస్థులు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వీరిని సన్మానిస్తూ శాలువాలతో సత్కరించారు. బూదిలిలో ముస్లింల స్మశానవాటికకు సంబంధించి పత్రాలను ఎంపీ మతపెద్దలకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్లాం మతం, ఖురాన్‌పటనం, రంజాన్ ఉపవాసాలగురించి వివరించారు. ఈ సంవత్సరం వినాయక చవితి రంజాన్‌లు ఒకేసారి వచ్చినందున హిందూ,ముస్లింలు సోదరభావంతో కలిసిమెలసి వేడుకలు జరపాలని కోరారు. కార్యక్రమానికి స్థానిక నాయకులు నటరాజ్, పద్మనాభరెడ్డి, అల్లాబకష్ తదిత రులు పాల్గొన్నారు.




ధర్మపురం ఇఫ్తార్ విందులో మున్సిపల్ ఛైర్మన్, అంబికా లక్ష్మీనారాయణ బూదిలిలో ఎంపీ నిమ్మల, ఎమ్మెల్యే అబ్దుల్ ఘని

## విద్యుదాఘాతంతో ఇద్దరికి గాయాలు

రొద్దం,సెప్టెంబర్7(ఆన్‌లైన్): మండలంలోని పెద్దకోడిపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో బోరుబావుల వద్ద వేటకువెళ్ళిన నరసింహులు, వెంకటేశులు, అడవిపందులకోసం ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలకు తగలడంతో షాక్‌కు గురయ్యారు. తీవ్రగాయాలైన వీరికి అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అయితే గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు అయితే వేటగాళ్ళకు గాయాలైన విషయం గుట్టుచప్పుడుకాకుండా చికిత్సకోసం బంధువులు తరలించినట్టు తెలుస్తోంది. వీరిలో నరసింహులు పరిస్థితి విషమంగా ఉందన్నారు.

## పారిశుధ్య పనులకు నిధుల కొరత లేదు: డీపీఓ

చిలమత్తూరు,సెప్టెంబర్7(ఆన్‌లైన్): పారిశుధ్యం పనులు చేపట్టడానికి గ్రామ పంచాయతీలలో నిధుల కొరత ఏమాత్రం ఎదురుకాబోదని జిల్లాపంచాయతీ అధికారి గౌరీపతి పేర్కొన్నారు. చిలమత్తూరు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈఓఆర్డీ చంద్రశేఖర్, గ్రామపంచాయతీలో చేపడుతున్న పారిశుధ్యం పనులగురించి ఆరాతీశారు. ఆయనవెంట డిఎల్‌పిఓ అబ్దుల్ హమీద్‌ఖాన్ ఉన్నారు. ఈ సందర్భంగా డిపిఓ విలేకరులతో మాట్లాడారు. పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకుని వివిధ గ్రామపంచాయతీల్లో చేపట్టిన పారిశుధ్యం పనులను ఎర్యవేక్షించడానికి తాను వచ్చినట్టు తెలిపారు. పారిశుధ్యం, తాగునీటి పనులకోసం టిఎఫ్‌సి, ఎస్‌ఎఫ్‌సి, జనరల్ ఫండ్ నిధులను వినియోగించుకోవడానికి వెసులబాటు కల్పించా మన్నారు.

**గోరంట్ల..** గోరంట్ల మేజర్‌పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి గౌరీపతి పరిశీలించి పారిశుధ్య పనులు మెరుగు పర చాలని తెలిపారు. మంగళవారం పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా పట్టణం లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా విషజ్వరాలు ఉధృతంగా ప్రబలుతుండటంతో, మేజర్, మైనర్ పంచాయతీలన్నింటిలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, గోరంట్ల పంచాయతీలను పరిశీలించామని గోరంట్ల, బుక్కపట్నంలో పారిశుధ్యపనులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా డిసెంబర్‌లోపు పన్నులు వసూలు చేయాలన్నారు. ఆయనతోపాటు సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శంకర్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## 'ఉపాధి'లో అక్రమాలపై ఫిర్యాదు

రొద్దం,సెప్టెంబర్7(ఆన్‌లైన్): మండలంలోని కల్లుకుంటలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగాయంటూ ఎంపీడీఓ ఆదినారాయణకు కూలీలు ఫిర్యాదు చేశారు. పని చేయని వారిపేర్లతో బిల్లులు డ్రాచేసుకుంటూ సొమ్మును స్వాహా చేస్తున్నారని ఫీల్డ్ అసిస్టెం ట్‌పై ఆరోపించారు. బూతప్ప అనే వ్యక్తి మూడేళ్ళక్రితం చనిపోయారని అతనిపేరుపై బిల్లులు డ్రాచేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడుతున్నారని గతంలో ఉన్నతాధికారులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఎన్‌పిఎం పనుల్లోకూడా అవకతవకలు ఉన్నాయని ఎంపీడీఓ దృష్టికి తీసుకొచ్చారు.

## హలో ఆన్‌లైన్



రోడ్డు పక్కనే కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

ప్ర. బాలాజీ థియేటర్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయండి. **(శేఖర్, స్థానికులు)**

జ. ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి కంచెను ఏర్పాటుచేస్తాం.
(చెన్నక్రిష్ణ, ట్రాన్స్‌కో ఏఈ)

ప్ర. మెయిన్‌బజార్‌లో రోడ్డుకు అడ్డంగా పశువులు ఉండటంతో ఇబ్బందిగా ఉంది.
**(షఫీ, వ్యాపారి)**

జ. పశువుల యజమానులతో చర్చించి చర్యలు తీసుకుంటాం.
(రవికుమార్, ట్రాఫిక్ ఎస్ఐ)

ప్ర. పట్టణంలో దుమ్ముదూళి అధికమై ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
**(శ్రీనివాసులు, టీచర్)**

జ. దుమ్ముదూళిని తొలగిం చేవిదంగా సిబ్బందిని అప్రమత్తం చే స్తాం.
(దుర్గాప్రతాప్, మునిసిపల్ కమిషనర్)

ప్ర. బస్టాండు సమీపంలో రాత్రివేళ తాగుబోతులవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.
**(రాజశేఖర్, ప్రయాణికుడు)**

జ. ఆ ప్రాంతంలో గస్తీని ఏర్పాటు చేసి, సమస్యను పరిష్కరిస్తాం.
(వన్‌టౌన్ పోలీసులు)

**(ఆన్‌లైన్ – హిందూపురం టౌన్)**

## ప్రోత్సాహం కుదింపుపై ఆశా వర్కర్ల ఆందోళన

హిందూపురం,సెప్టెంబర్7(ఆన్‌లైన్): కుటుంబ నియంత్రణపై ప్రాంతాల వారిగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా నియమింపబడిన ఆశా వలంటీర్లు వైద్యాధికారుల తీరుకు నిరసనగా ఆందోళనకు దిగారు. హిందూపురంలో మంగళవారం చికిత్సలు జరిపిన బృందంతో వలంటీర్లకు మధ్య సుమారు గంటపాటు వాగ్వివాదం జరిగింది. గత కొంతకాలంగా వలంటీర్లకు నెలకు రూ.400ల ప్రోత్సాహకంతో పాటు ప్రతి కేసుకు రూ.150లు చొప్పున అందించేవారు. కానీ ఉన్నఫళంగా కేవలం రూ.50లు మాత్రమే ఇస్తామని ప్రకటించడంతో విరుచుకుపడ్డారు. పనిచేసే చోటు నుంచి వచ్చిపోయేందుకు రవాణా, తిండి ఖర్చులకే సరిపోని సొమ్ములో కోత ఏమిటన్నారు. వలంటీర్ల ఆందోళనను స్థానిక వైద్యాధికారులు జిల్లా అధికారులకు సమాచారం అందించారు. దీంతో వారు వెంటనే పాత విధానంతోనే ప్రతి కేసుకు రూ.150లుగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా కుని చేయించుకున్న మహిళలకు రూ.600ల నుంచి కేవలం రూ.300లు మాత్రమే ఇవ్వాలనే నిర్ణయాన్ని మార్చుకున్నారు. హిందూపురంలో జరిగిన ప్రత్యేక శిబిరంలో 37మంది చికిత్సలు చేయించుకున్నారు. వారిలో నలుగురు రూ.300లు మాత్రమే పొందినట్లు కుని విభాగం డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వారు ఆసుపత్రికి వచ్చి మిగిలిన ప్రోత్సాహకాన్ని పొందవచ్చునన్నారు.



ఆందోళనకు దిగిన ఆశా వర్కర్లు